


# పాలపిట్ట

ఇంద్రకంటి రాజ్యలక్ష్మి

మధ్యాహ్నం సోఫాలో కూర్చుని నవల చదువుతోన్న హరిణి కళ్ళు అప్రయత్నంగా అలల తోయుకుని జ్ఞప్తికి తెచ్చేలా కదులుతోన్న ఊయల వేపు మళ్ళాయి.

"ప్రొద్దుననగా లాలోసుకుని బజ్జున్న నా బంగారు తండ్రి ఆకలిగొని ఉంటాడు"

ఆ భావనలో మాటలకందని ఓ దివ్యానుభూతి....! ఆ అనుభూతిలోని పులకరింతని స్పష్టంచేస్తూ పొంగులువారే ప్రేమ కట్టలు త్రెంచుకుని జాకెట్టుని తడిపేస్తోంది. పాల భారంతో సన్నగా సలుపుతోన్న స్తనాన్ని తన బాబు చిన్ని నోటికి అందించి ఆకలి తీర్చాలన్న తహతహలో ఒక్క పరుగులో ఊయలని చేరింది హరిణి.

ఊయలకి కట్టిన రంగురంగుల చిలకబొమ్మ లని అందుకోవాలన్న ఆత్రం ఆ పసివాడి కళ్ళలో స్పష్టమౌతోంది తన చేతనయిన మేరకు కాళ్ళు చేతులు పైకిలేపి వాటినందుకునే ప్రయత్నంలో లీనమై ఉన్నాడు కిషోర్ బాబు.

తల్లి ఉనికిని గమనించిన కిషోర్ కళ్ళు కొలనులో చలాకీగా గెంతే చేపపిల్లలా చిరునవ్వుతో నిలబడిన అమ్మ మీదకి దూకాయి. నేలని తాకిన బంతిలా కాళ్ళుచేతులు పరుపుని తాకి పైకి లేచాయి. అందుకోమన్నట్టుగా. గులాబి మొగ్గ విచ్చుకుంటున్నట్టుగా నెమ్మదిగా విప్పుకున్నాయి బాబు గులాబిరంగు లేత పెదాలు.

ఆ నవ్వే పెదాల్లోనుండి చిన్న కేరింత! ఆపలేని సంతోషం తెల్లగా బొద్దుగా ఉన్న బాబు శరీరాన్ని మెలికలు తిప్పింది.

"ఊఁ....!ఉంగా!" మరింక ఆగలేనని దానర్థం కాబోలు. పూర్తిగా తల్లి నిలబడిన వేపుకి తిరిగే ప్రయత్నం చేస్తున్నాడు బాబు.

వాడిని చేతుల్లోకి తీసుకుని తనివాగ ఓ సారి ముఖంలోకి చూసి ముద్దు పెట్టుకుంది హరిణి. మళ్ళీ కిషోర్ నోటంట చిన్న కేరింత....! అదే....! ఆ కేరింతే....తనని సంవత్సరం వెనక్కి లాక్కెళుతోంది. మనసు గతంలోకి తొంగి చూస్తోంటే వెళ్ళి కుర్చీలో కూర్చుంది. అమ్మగుండెల్లో ముఖంపెట్టి ఆత్రంగా తన ఆకలి తీరే దారి వెతుక్కుంటున్నాడు కిషోర్. హుక్‌ని తొలిగించి వాడి నోటికి స్తనాన్ని అందించింది. అది క్రమంగా తేలిక పడుతోంటే తన్మయత్వంగా కళ్ళు మూసుకుంది.

**ఆ రాత్రి హరిణి ఊహల్లో కిరణ్‌కి బదులుగా ఆ పిట్ట కూనే చోటు చేసుకుంది పాపం రెక్కలయినా సరిగ్గా రాని పసికూన ఎలా దారి తప్పిందో ఏవిటో.... గూడు విడిచిన ఈ పక్షి పిల్లని రెక్కలొచ్చేదాకా కాపాడాలి. తరువాత దానిష్టం.... భలే ముచ్చటయిన కాలక్షేపం!**

ఆ మైకంలోనే గతం ఆమె కళ్ళ ముందు నిలిచింది.

* * *

అవి హరిణికి కొత్తగా పెళ్ళయినరోజులు. ఇద్దరు అన్నయ్యల తోడబుట్టిన తను ఇంట్లో అందరికీ అపురూపం. తండ్రి జగన్నాథం ఆ ఊరిలో పలుకుబడి, గౌరవం ఉన్న ఓ పెద్ద భూస్వామి. పెద్ద కొడుకు బలరాం బి.ఎస్.సి. అగ్రికల్చర్ చేసి కొత్త పద్ధతుల్లో వ్యవసాయం చేస్తూ తమ పాడిపంటలని మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసుకొస్తున్నాడు. చిన్న కొడుకు గోపి హైద్రాబాద్‌లో బి. ఎస్. సి. ఫైనల్ ఇయర్‌లో ఉన్నాడు. హరిణికి ఇంటర్‌తో చదువుకి స్వస్తిచెప్పి విధ్యాధికుడు. అందగాడు తన కూతురుని సుఖపెట్టగలడూ అనుకున్న కిరణ్‌కుమార్‌కి ఇచ్చి ఘనంగా పెళ్ళి జరిపించాడు జగన్నాథం.

బలిష్ఠంగా ఎత్తుగా ఉండి గంభీరంగా కనబడే అతని పక్కన కూర్చున్న హరిణి 'అమ్మో' అనుకుంది. అమాయకంగా బిత్తర చూపులుచూసే తన వధువును చూస్తోంటే కిరణ్‌కి భీత హరిణం తలపుకొచ్చింది.

తొలి రాత్రి తడబడే అడుగులతో వేగం హెచ్చిన గుండెతో పాల గ్లాసుతో గదిలోకి అడుగు పెట్టింది హరిణి. చిరు చెమటతో తడిసిన ఆమె పచ్చని శరీరం లైటు వెలుతురులో వింతగా మెరుస్తోంది. మల్లెపూలు జడ పొడవునా పరుచుకుని రాజ్యమేలుతున్నాయి. వాటి తెల్లదనంతో పోటీ పడుతూ కిరణ్‌ని సవాల్ చేస్తోంది తెల్ల పట్టుచీర, జాకెట్టు. పెళ్ళి కూతురి అలంకరణలో విరగబూసిన పూలతీగలా యవ్వనంతో గుబాళిస్తోంది హరిణి.

ఆ బిత్తర చూపులూ కంపించే శరీరాన్నీ చూస్తోంటే ముచ్చటేసింది కిరణ్‌కి.

ఈ నాటి యువతీ లోకంలో చాలా వరకు హక్కులు, సమాన హోదాలు అంటూ ప్రాకులాడి తమ జాతికి అలంకారమైన ముగ్ధత్వాన్ని సహజ సౌకుమార్యాన్ని తమంతతామే దూరం చేసుకుని ఓ రకంగా రక్షణకి దూరమవుతున్నారు అనే అభిప్రాయం కిరణ్‌ది. అందుకే ఏరికోరి ముగ్ధత్వం మూర్తీభవించిన ముద్దబంతి పూవులాంటి హరిణిని తన సహచరిణిగా ఎన్నుకున్నాడు.

ముడుచుకున్న పూవులా తన ఎదుట నిలబడిన హరిణిని తన చేష్టలతో అందంగా విరబూసిన పూవులా మార్చుకున్నాడు. నిపుణత గల వైణికుడి చేతిలో వీణలా కిరణ్ తోడి



సహజీవనంలో దాంపత్య మధురిమని పండించు కుంది హరిణి.

రెండు నెలలని రెండు క్షణాల్లా కరిగించిన ఆ జంట గువ్వలకి ఆషాడమాసం ఎదురైంది. ఓ నెలరోజుల వియోగాన్ని భరించాలన్న ఊహ భూతద్దంలోనుండి కనపడి ఆ ఇద్దరినీ కలవర పెట్టింది. కాని అనుభవంలో కొత్వాక అదో వింత అనుభూతి. తీపిచేదుల ఊపులకి మనసు పల్టీలు కొడుతూ ఉంటుంది. అయితే అనుభవిస్తోన్న వియోగంకన్నా గతంలోని తీపి జ్ఞాపకాలు రేపు గురించిన మధురోహలు చోటు చేసుకుని వియోగంలోని చేదుని మరపిస్తాయి.

అలాంటి స్వప్నావస్థలోనే తలమున కలవుతూ ఓ రోజు సాయంత్రం పెరట్లో మల్లె మొగ్గలు కోస్తోంది హరిణి

తనకి దగ్గరలో పక్షి అరుపు. అది పదే పదే అరవటంతో మొగ్గలు కోయటం ఆపి చుట్టూ చూసింది. నందివర్ధనంచెట్టు దగ్గర.... ఆకాశ నీలం పసుపు. చిలకపచ్చరంగు కలబోసిన ఓ పిట్టకూన ఎగిరే వయసురాకపోయినా ఆ ప్రయత్నంలో దాని రెక్కలు అల్లాడుతు న్నాయి. దాన్ని చోద్యంలా చూడసాగింది హరిణి దాన్ని చేతుల్లోకి తీసుకుని నిమరాలని పిస్తోంది. కాని.... తానెప్పుడో విన్నట్టుగుర్తు! మనుషులు తాకిన పిట్టలని మిగతా పిట్టలు వాటిలో కలవనీయక పొడిచి చంపేస్తాయట! దాని బెదురు చూపులనీ బుడి బుడి గంతులనీ చూస్తు గడిపింది కాసేపు. అవునూ....! ఎంతకూ దీని తాలూకు పక్షులేవీ ఇటు రావటం లేదేమిటి? చీకటి కూడ పడుతోంది. ఇప్పుడెలా....? కంగారుగా చేతులు నలుపుకుంటూ దాన్ని చూస్తూ కూర్చుంది. ఏదో చప్పుడుకి వెనక్కి చూసి అదిరిపడింది 'బాబోయ్ పిల్లి!' అంతే ఆలోచన కట్టిపెట్టి ఆపిటకూనని అందుకుని ఇంట్లోకి పరుగు తీసింది.

దానికి రవ్వతో జావచేసి చిన్నచెంచాతో కొంచెం కొంచెం తినిపించింది. పడుకునే ముందు డ్రాపర్‌తో పాలు తాగించింది.

"పరవాలేదు! నీ కడుపున పుట్టేవాళ్ళకెంత అపురూపం చేస్తావో...! తొందరగా ఆ పనేదో కానిస్తే ఇలా పిట్టకూనలతో తంటాలు తప్పుతాయిగా పాపం!" అంటూ వదిన హాస్యమాడింది.

"ఛీ! పో వదినా! నీకెప్పుడూ అదే ధ్యాస" చిర చిర లాడుతూ అటక మీదున్న ఖాళీపండ్ల బుట్టతీసి తన గదిలో మంచానికి దగ్గరగా ఆ పిట్టకూనని కమ్మి బుట్ట మీద పిల్లికి తీయటానికి వీల్లేకుండా బరువుగా ఉన్న రాయిని పెట్టింది. బొజ్జ నిండిందేమో,..! పిట్టకూనకళ్ళు మత్తుగా మూతలుపడుతున్నాయి. ఒకసారి దాన్ని చూసి తృప్తిగా నిట్టూర్చి మంచంమీద ఒరిగింది.

ఆ రాత్రి హరిణి ఊహల్లో కిరణ్‌కి బదులుగా ఆపిట్ట కూనే చోటు చేసుకుంది. పాపం రెక్కలయినా సరిగ్గా రాని పసికూన! ఎలా దారి తప్పిందో ఏమిటో...! గూడు విడిచిన ఈ పక్షి పిల్లని రెక్కలొచ్చేదాకా కాపాడాలి! తరువాత దానిష్టం:.. భలే ముచ్చటయిన కాలక్షేపం. అనుకుంటూ నిద్రలోకి జారుకుంది.

దినచర్య అంతా యాంత్రికంగా చేసుకొస్తు ధ్యాసంతా ఆ పిట కూనమీదే పెట్టుకుంది హరిణి ఆ మరుసటి రోజు ఉదయాన్నే పళ్ళు తోముకుంటూ నిలబడింది పెరట్లో. బంగారు పిట్ట గోడ మీద నిలిచిపోయింది హరిణిచూపు.

"ఆ! అదే రంగుపిట్ట! ఇది దాని తల్లే అయి ఉంటుంది. పాలేరు చెప్పాడు అది పాలపిట్ట అని. దాని అరుపులు దీనంగా ఉన్నాయి. దిగులు దాని కళ్ళలో స్పష్టంగా కనిపిస్తోంది. గబగబా ముఖం కడుక్కుని కాఫీ కోసం జాన

కమ్మ వంటింట్లోకేకవేస్తోన్నా "ఆగవేఅమ్మా!" అంటూ పిట్టకూననికమ్మిన బుట్టనిలేపిఅందులో వరిగడ్డి పరిచి అందులో పిట్టకూనని కూర్చో బెట్టి దాన్ని అమాంతం తీసుకెళ్ళి చిక్కుడు పందిరి మీద పొందికగాపెట్టి వెళ్ళి గుమ్మంలో నిలబడి ఆ పాలపిట్ట చర్యని గమనించసాగింది హారిణి.

పిట్టకూన అరుపులు విన్న ఆ పాల పిట్ట వచ్చి చిక్కుడు పందిరిమీది బుట్టలోకి దిగింది సంతోషంగా అరుస్తు.

కాసేపు ఉండి మళ్ళీ ఎటో ఎగిరిపోయింది పాలపిట్ట. లోపలికెళ్ళి పూలబుట్ట తీసుకొచ్చి పూజకి పూలుకోస్తు పిట్టకూనని కనిపెట్టసాగింది హారిణి

కాసేపట్లో రివ్వున వచ్చి తన పాప ఉన్న బుట్టమీద వాలింది తల్లి పక్షి. దాని నోటిలో గుత్తిగా ఉన్న ఆకుపచ్చ పురుగులు పెనుగు లాడుతున్నాయి. అది బుట్టలోకి దిగింది, ఆ దృశ్యం చూసాక తన భారం తగ్గినట్టుగా ఫీలైంది హారిణి 'తల్లి కంటపడిందిగా... !' అన్న ధీమాతో ఉందామె.

ఉదయం తూర్పుకాంత పురిటినొప్పులతో ఎర్రబారుతోంది. ఇంకా మత్తువదలని మనుషు లని వింతగా చూస్తు పక్షులు గుసగుసలాడు కుంటున్నాయి. ఆపక్షుల కువకువల్లో ఓప్రత్యేక మైన అరుపు కొట్టొచ్చినట్టుగా వినబడుతోంది. అది....నిన్నటి పాలపిట్ట అరుపే! సందేహం లేదు....! మత్తువదిలించుకుందిహారిణి. పరుగు లాంటి నడకతో పెరట్లోకినడిచింది. చిక్కుడు పందిరి మీద పాలపిట్ట.... దాని చూపులు స్థిర త్వం కోల్పోయినటుగా అటూ ఇటూ పరికిస్తు న్నాయి.

హారిణి రాకని గమనించిన పాలపిట్ట అరు పుల స్థాయి మరింత హెచ్చింది.

దాని అరుపుల్లోని దైన్యానికి హారిణిమనసు క్షణకాలం మొద్దువారింది.

'నాపాప ఏది? నాపాపని నాకివ్వవూ....?"

దాని పలుకుల్లోని ఆ భావం చెవుల్లో ప్రతి ధ్వనిస్తోంది.

నీరునిండిన ఆమె కళ్ళకి పాలపిట్ట మసగ్గా కనిపించింది. పమిటతో కళ్ళు వత్తుకుంటూ ఉబికి వస్తోన్న ఏడుపుని అదిమిపడుతూ ఆ పెరటినంతా వెదికింది. ఫలితం శూన్యం!

"ప్రొద్దు ప్రొద్దున్నే ఏం పోగొట్టుకున్నావు హారీ! ముఖం కూడా కడుక్కోకుండా వెతు క్కుంటున్నావు ?" అన్నాడు బలరాం బ్రష్ చేసుకుంటు.

అంతే "అన్నయ్యా...."అంటూ బలరాంని పట్టుకుని బావురుమంది హారిణి.

ఎప్పుడూ చెల్లికంట తడిచూడని బలరాం హడలిపోయి కంగారుపడ్డాడు.

"అరె! ఇదేమిటి హారీ? ఎందుకేడుస్తు న్నావు!" ఆదుర్దాగా చెల్లి ముఖం లేవనెత్తిఅడి గాడు.

"అన్నయ్యా! నా పాలపిట్ట.... నా పాలపిట్ట అసలు కనబడటంలేదు ఎంత వెదికినా..." వెక్కిళ్ళ మధ్యన చెప్పింది.

'చంపావుపో పిచ్చిపిల్లా' అనుకుని స్థిమిత పడ్డాడు బలరామ్.

"ఆ మాత్రానికేనా! నేను వెతికిపెడతాగా! ముందు ముఖం కడుక్కుని కాఫీ త్రాగు. తరు వాత వెతుకుదాం. ఎక్కడికెళుతుందది....?" అన్నాడు ఆమె వీపుతట్టి.

కొండంత దిగులు నెత్తినేసుకుని అలాగే నిలబడిన హారిణిని చూసి నిట్టూర్చాడుబలరాం.

"ఆఁ! హారీ! నేను కాఫీ తాగాలా అక్కర్లేదా ?" చెల్లి ముఖంలోకి చూస్తూ అన్నాడు. అది గురి చూసి బాణం వెయ్యటం లాంటిది. తన కోసం ఎవరూ ఇబ్బంది పడటం ఇష్ట పడదు హారిణి. అందుకే ఆమె అలిగినా బెట్టు చేసినా ఈ వాక్బాణమే ప్రయోగిస్తాడు బల రామ్.

దోషిలా పాలపిట్ట కేసి చూస్తోంది హారిణి.

"ఏయ్ ! నీ పాపను నేను చూసి పెడతాగా! నువు అలా అలా వెళ్ళిరా కాసేపు! పాలపిట్టని ఉద్దేశించి అన్నాడు బలరాం.

భయంతోనో నమ్మకంతోనో గాని మొత్తా నికి అది లేచి ఎగిరిపోయింది.

"చూసావా! ఆ మూగ జీవం నమ్మింది. తెలివి తేటలున్న మనకి ఆ పాటి నమ్మకం లేక పోతే ఎలా ?"

భారంగా కదిలి వెళ్ళింది హారిణి.

"ఏమ్మా! ఎందుకంత దిగులు పడతావు? ఐదారు రోజులు పోతే ఆషాడమాసం పూర్తవు తుందిగా!" హారిణికి కాఫీ ఇస్తూ అంది విజయ కొంటెగా చూస్తూ.

మరో సారైతే వదినకి చురక వేసేదే హారిణి. ఇపుడు మౌనంగా చూసి ఊరుకుంది.

"ఓయ్! పిచ్చిమాలోకం! దాని పెంపుడు కూతురుతప్పిపోయి అదేడుస్తోంటే....మధ్యలో నీగోలేమిటి ?" చనువుగా విసుక్కున్నాడు బల రామ్ భార్య మీద.



## నా మొగుడు


"తమ్ముడి భార్యే నా మొగుడితో ఊరి కెళ్ళింది" కాంతమ్మతో.

కాంతమ్మ కళ్ళు పెద్దవి చేసింది. "అయ్యో....అయ్యో .. దవడలు" నొక్కు కుంది.

"ఇందులో తప్పేముంది. ఉన్నమాటే అన్నా....తమ్ముడి భార్యేనా? మొగుడితో ఊరికెళ్ళిందీ అని" విడమరిచి చెప్పింది కాంతమ్మ.

—బి.ఎ. రాజు (పాలకొండ)

దొరికాడు —రవిశంకర్





## నీటి పరిశ్రమ

స్కూల్లో ఇనస్పెక్షన్ జరుగుతోంది.

ఇనస్పెక్టర్ గారు గోపీని నిలబెట్టారు.

"నీరు ఎక్కువ అవసరమయ్యే పరిశ్రమ ఏమిటి?" అడిగారు.

"పాల పరిశ్రమ" అన్నాడు ఇంట్లో అదే పరిశ్రమ వున్న గోపీ

—పి చంద్రమౌళి (కడప)

"అరెరె! పాపం! అలాగా...." అనేసి తన పనిలో లీనమైంది విజయ.

ఆ తరువాత అన్నా చెల్లీ కలిసి బంగాళా చుట్టూ గాలించారు. లాభం లేకపోయింది.

"హరీ! అదెక్కడికో ఎగిరిపోయి ఉంటుంది. ఇంక దాని చింత వదులుకోవాలి. పక్షి జాతి కదా! రెక్కలొచ్చాక అది ఆగుతుందా? మరి.... నా పొలానికెళ్ళే టైమవుతోంది. ఉం!"

"మీది మరీ విడ్డూరం రా! ఎక్కడో ఎగిరొచ్చిన పక్షి కూనని పట్టుకుని అస్తమానం మన వాళ్ళో కూర్చోమంటే... గాల్లో హాయిగా తిరిగే జీవం.... దానికి ఇష్టం కావద్దూ? అదో పిచ్చిది. దానికి తోడు నువ్వు! త్వరగా స్నానం, టిఫినూ కానిచ్చి పొలాని కెళ్ళు! కూలీలు కూడా వస్తారు." కొడుకుని మందలించింది జానకమ్మ.

తల్లిని తీవ్రంగా చూసి అసహనంగా పెదవి కొరుక్కోవటం తప్ప మరేం అనలేకపోయింది హరిణి.

నవ్వుతూ తుళ్ళుతూ ఎప్పుడూ కళకళలాడే ఆమె ముఖం ఆ రోజు కళలు తప్పి గ్రహణం పట్టిన చంద్రుడిలా ఉంది. ఎవ్వరితోనూ మాట్లాడక యాంత్రికంగా నిత్య కృత్యాల్లో లీనమైంది. ఆమె ముఖావాన్ని చూసి తల్లీ వదిన కూడా పలకరించేందుకు సాహసించలేకపోయారు.

గులాబి చాటున దాగిన ముల్లులా సున్నితమైన మనసుగల చెల్లికి ఉన్న పెంకితనం బలరాంకి తెలుసు. అందుకే మధ్యాహ్న భోజనం పొలానికి తెప్పించుకోక తనే ఇంటికి వచ్చాడు హరిణి అన్నం తినదని తెలిసి తప్పనిసరిగా అన్నయ్యతో భోజనంఅయిందని పించింది హరిణి. మనసు స్థిమితం లేక సాయంకాలం మేడమీద పచార్లు చేస్తోంది. ఏదో కదలి వస్తున్నట్టుగా తోచిన ఆమె కళ్ళు నేలకేసి చూసాయి. తన ప్రాణాన్ని ఏదో అదృశ్య హస్తం పిండుతోన్న అనుభూతి కలిగింది హరిణికి ఆ క్షణాన! మూలగా ఉన్న నీలి రంగు ఈకలు గాలికి చెల్లా చెదరవుతోన్నయ్! అయింది.... అనుకున్నంతా అయింది. పిల్లి ఆ కూన ప్రాణాన్ని కర కరా నమిలేసింది. పిల్లి నోట చిక్కి దీనంగా అరుస్తోన్న పాలపిట్ట కూన కళ్ళముందు మెదిలింది హరిణికి.



చీకటి పడే సమయానికి తన గదిలో కెళ్ళి మంచంమీద వాలి పోయింది. కణతల మీద సమ్మెట పోట్లు పడుతున్న బాధ.

అపిట్టకూన! ఆకాశ నీలిరంగులో అందంగా ,మా యకంగా బిత్తర చూపులు చూ సే చిన్నారి కూన! నా మూలంగా... నా మూలంగానే పిల్లికి ఆహారమైంది. కళ్ళలో నీరూ ఇంకి పోయింది. గుండెలో అగ్ని పర్వతం పగుళ్ళతో సెగలు చిమ్ముతోంది.' మనసు స్వాధీనం తప్పింది ఆమెకి. తననితాను గెలవటం కష్టమైపోయింది. ఈ సంఘర్షణకి హరిణి లేత శరీరం తట్టుకో లేకపోయింది. ఫలితంగా వళ్ళు తెలీని జ్వరం! ఆమె నెలా ఓదార్చాలో తల్లి దండ్రులకి గాని అన్నా వదినలకి గాని తోచలేదు. డాక్టరు మందులూ పని చేయలేదు.

* * *

నెల రోజుల వియోగానికి గుడ్‌బై కొట్టి ఆనంద వాహినిలో కోటి కోరికల తెప్పమీద ప్రయాణం చేస్తూ వచ్చి అత్తవారింట అడుగు పెట్టిన ప్రభాకర్‌కి తన భార్య జ్వరంతో పడి ఉండటం పిడుగు పాటులా తగిలింది.

షూస్ విప్పుదీసి ఆత్రంగా హరిణి గదిలోకి నడిచాడు.

బెడ్‌కి కరుచుకుపోయి ఉన్న ఆమె అవతారం చూసి ఆయనకి మతిపోయినంత పని అయింది. కిటికీలో టాబ్‌లెట్స్ మందుసీసాలు 'మేమూ ఓడిపోయాం' అని చెబుతున్నటుగా తోచింది. ప్రభాకర్‌కి. ఓ పిట్ట కూన కోసం బెంగ పెట్టుకుని జ్వరం తెచ్చుకున్న భార్య అమాయకత్వంమీద అపారమైన జాలీ, అనంతమైన ప్రేమా పుట్టుకొచ్చాయి.

సంస్కారం లేని ఆమె పొడవాటి జుట్టు విప్పుకుపోయి దిండుమీద పరుచుకుంది. ముఖంమీద పడిన జుట్టుని సవరించి ఆమెతలని తన ఒడిలోకి తీసుకున్నాడు ప్రభాకర్.

బరువుగా విప్పుకున్న హరిణి కళ్ళలో ఓ బలహీనమైన కాంతిరేఖ మెరిసింది భర్తని చూడగానే.

"నన్ను మరిచావా హరీ? ఒక లెటరయినా వ్రాయకూడదూ?.... పోనీలే ఈ ఆషాఢంకూడ సమయానికే దాటుకుంది. అదో పుణ్యం' అన్నాడు అమె తలని నిమురుతూ.

మైకంలో ఉన్న దానిలా అలాగే పైకి పాకి లతలా భర్తని అల్లుకు పోయింది.

ఆమె నుదుట ముద్దు పెట్టుకుని "హరీ! మరీ ఇంత బేల తనం పనికి రాదోయ్! పరిస్థితిని అర్థం చేసుకుని అలవాటు పడాలిగాని.."

"అన్యాయంగా ఆ పిట్ట కూన ప్రాణం తీశాను. ఏం అర్థం చేసుకోండీ! వద్దనుకున్నా అదే కళ్ళముందు కదులుతోంటే...." నీరు నిండిన కళ్ళతో అంది.

"భలేదానివే! పాపం! ఆ ప్రాణిని అర్థం చేసుకోకుండా నీ పిచ్చి ఊహలేమిటి? దాని ప్రాణం అలా అర్థాంతరంగా గాల్లో కలవటంలో ఉద్దేశం తెలుసా నీకు?" ప్రేమగా ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాడు ప్రభాకర్.

"ఈ ఘోరానికి.... ఇంకా ఉద్దేశాలేమిటో.?"

"అలా అనుకోవద్దు ఎప్పుడూ....! కాగల కార్యంకోసం విధి కొన్ని ఘోరాలు చేస్తూ ఉంటుంది. ఆ వెనకాలే చీకటిని చీల్చే ఉషస్సులా ఓ మధురమైన అనుభవం ఎదురు చూస్తూ ఉంటుంది. రోజూ దాటుకొచ్చే చీకటి లాగే మనసుని నిద్రపుచ్చి ఈ ఘోరాన్ని దాటేసి .... ఆ మధురమైన అనుభవానికి స్వాగతం చెప్పాలిగాని .... ఇదేమిటి....? మనసూ నష్టం, ఆరోగ్య నష్టం నువు తిష్ట వేసుకున్న మా ప్రాణాలకి కష్టం! ఎందుకొచ్చిన తంటాలు?"

"మీరు చెప్పేది బొత్తిగా నా తలకెక్కలేదు!" అంది చిరాకుగా.

"ఊఁ.... అర్థం అయ్యేటు చెప్పనా చంటి పాపా?" అని ఆమె పెదవులపైన ఓ కనపడని ముద్ర తన పెదాలతోవేసి కాసేపు ఆలోచించాడు.

"ఆఁ! ఆ పిట్టకూనకి పాలు తాగించావు! నీ వాడిలో ఉన్న హాయినీ రుచి చూపావు! మరి.... అలా పక్షిలా ఉండి తృప్తిగా ఆ హాయిని అనుభవించాలంటే ఎలా సాధ్యం? దానికి తనివి తీరలేదు. ఏ ప్రాణికైనా ఆశ ఎక్కువ కదా! అది ఈ కొంగుచాటున తలదూర్చి ఈ కలశాల్లోని పాలని తాగాలని.... ఈవిడకి బాబునైతే అది సాధ్యమౌతుందని అనుకుని ఉంటుంది. మూగజీవంకదూ! విధి చాలా వరకు వాటికి అనుకూలంగా పనిచేస్తుంది. అందుకే.... దాని శరీరాన్ని పిల్లికి చ్చేసి



### రింగ్స్....!

డాక్టర్ నిదానం దగ్గరికి పరిగెత్తుకొచ్చింది విమల

"డాక్టర్! మా ఆయన ముక్కులోంచి రింగులు రింగులుగా పొగ వస్తోంది" అదుర్దాగా అంది.


"నోట్లోంచి పొగ రింగులుగా వదలడమే గొప్ప మీ ఆయన ముక్కులోంచి రింగులుగా వదులుతున్నాడంటే అభినందించాలి" అన్నాడు డా నిదానం.

"అయ్యో! ఆయనకు పొగ తాగే అలవాటు లేదండీ'' మొత్తుకుంది విమల.

—ఎ. వెంకటరమణమూర్తి (హైద్రాబాద్)

అనుమానం ?

—నో ఎల్ జోసఫ్



ఈ కడుపులో చోటిస్తావేమోనని .... ఎదురు చూస్తూ గాల్లో నివసిస్తోంది ఆ జీవం." భార్య ముఖంలోకి పరీక్షగా చూడసాగాడు ప్రభాకర్.

హరిణి చెంపల్లోకి పాకిన ఎరుపుదనం. వాలిపోయిన కళ్ళు సిగ్గును సూచిస్తున్నాయి.

తన మాటలని ఆ అమాయకురాలు నమ్ముతుందో నమ్మటానికి ప్రయత్నంచేస్తుందో తెలీదుగాని ఆ మైనపు ముద్దని తను కోరుకున్న ఆకారంలోకి తెచ్చాడు ప్రభాకర్. ఆమెముఖంలోకి కొత్తకాంతి వచ్చింది.

ఆరాత్రి భార్యని కౌగిట్లోకి తీసుకుంటూ "హరీ! ఆ జీవాన్ని పాపం! అలా గాలిలో తిప్పటం అన్యాయం! వీలైనంత త్వరగా ఈ పొట్టలో దానికి చోటివ్వాలి" అంటే.... ఆపైన ప్రభాకర్ లైటార్పేశాడు.

ఆ సృష్టి కార్యం సాగినపుడల్లా హరిణి మనసునిండా పాలపిట్ట ఊహలే.

* * *

"ఊఁ.... ఉంగా....!" తల్లిచీరమీది రంగు రంగుల పూలని చూస్తు కేరింతలతో కాళ్ళు చేతులు ఆడిస్తు అమ్మ ఒడినే ప్రపంచంగా తలచి ఆడుకుంటున్నాడు కిషోర్.

"నాన్నా! కిషోర్! నువు....పాలపిట్ట తూనవటరా?"

మెరిసేకళ్ళతో అమ్మనిచూసి సమాధానంగా పాలపిట్టని తలపించే శబ్దం వచ్చేలా బోసి నోరంతా తెరిచి నవ్వాడు కిషోర్.

పైకి లేవదీసి వాడు చీదరించుకునేదాకా ముద్దులవర్షం కురిపించింది హరిణి. ఆ తాకిడి తప్పించుకోవటానికి కిషోర్ రాగాలాపన ప్రారంభించేసరికి

"అరెరె! లేదులేకన్నా! కోపమొచ్చిందా! లే! లే! లే! నా బంగారు పాలపిట్టవిగా! ఏడవద్దునాన్నా....! హరిణి బాబుని గుండెల కదుముకుని లాలించగానే తన రాగాలాపన ఉపసంహరించుకుని శాంతించాడు.

"అన్యాయం! ముద్దులూ....లాలింపులూ అన్నీ వాడికే ఖర్చుచేస్తే మరినేనేంకానూ..?" అప్పుడే గుమ్మంలో అడుగు పెడుతూ అన్నాడు ప్రభాకర్ నవ్వుతూ.

"మరేం భయపడకండి! ఎంత ఖర్చు చేసినా తరిగిపోని ఆస్తి ఉంది. ఎలా వాడుకున్నా....పరవాలేదు." అంది హరిణి తనూ నవ్వుతూ. ✽


భాగ్యలక్ష్మి
(మీ ఇంట్లో కనకవర్షం కురిపిస్తుంది)





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ
ఇప్పుడు పదిహేనురోజులకు ఒకడ్రా.
ప్రతినెలలో 8 మరియు 23 తేదీలలో
టికెట్ ఖరీదు రు.1/-
ప్రత్యేక బహుమతి: రూ. 2,00,000
(అన్ని సిరీసులకు చెల్లు)
మొత్తము బహుమతుల విలువ: రూ.5,30,000
బహుమతుల మొత్తము : 30,493
ASP/B/8117/A
హోల్ సెల్లింగ్ ఏజంట్లు:
ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
5-10-174, ఫతే మైదాన్ రోడ్,
హైదరాబాద్-500 004
జారీ చేసినవారు:
డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, ఆంధ్ర ప్రదేశ్,
హైదరాబాద్-500 004.